01ATP27F_01ATP27F.qxd 27-02-2025 PM 11:07 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 పేజీలు : 04



# గోరంట్ల మాధవ్‌కు విజయవాడ పోలీసులు నోటీసులు

- రాష్ట్రంలో భావప్రకటన, స్వేచ్ఛ లేదన్న గోరంట్ల మాధవ్

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

హిందూపురం మాజీ ఎంపి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల మాధవ్‌కు విజయవాడ పోలీసులు గురువారం నోటీసులు జారీ చేశారు. గతంలో ఓ ఫోక్సో కేసులో బాధితురాలి పేరు బయట పెట్టారంటూ మాజీ మహిళ కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసు విషయంలో 5వ తేది విజయవాడకు విచారణకు హాజరు కావాలంటూ గోరంట్ల మాధవ్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మాధవ్ విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భావప్రకటన స్వేచ్ఛ లేదని, ప్రశ్నించిన వారందరిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో త్వరలో అంతర్‌యుద్ధం వస్తుందని హెచ్చరించారు. పోలీసులు 5వ తేది విచారణకు రావాలంటూ ఇచ్చిన నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకుని విచారణకు వెల్లడంపై ఆలోచిస్తానన్నారు. తాను ఏ తప్పు చేయలేదని రాష్ట్రంలో జరుగుతున్న ఘోరాలను ప్రశ్నించినందుకే తనపై కేసులు నమోదు చేశారని ఆయన పేర్కొన్నారు.

← మాజీ ఎంపి గోరంట్ల మాధవ్‌కు నోటీసులు ఇస్తున్న విజయవాడ పోలీసులు

# హర హర మహాదేవ..శంభో శంకర

- లేపాక్షిలో మారుమ్రోగిన శివనామస్మరణ
- అంగరంగ వైభవంగా సాగిన బ్రహ్మరథోత్సవం
- పురవీధుల్లో ఊరేగిన శివపార్వతులు



**లేపాక్షి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీదుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో శివరాత్రి బ్రహ్మ రథోత్సవం గురువారం భక్త జనసందోహం మధ్యన అంగరంగవైభంగా జరిగింది. లేపాక్షి ఆలయం శివనామస్మరణతో మారుమ్రోగింది. వేలాది మంది భక్త జన సందోహం మధ్యన రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6 గంటలకు అభిషేకాలు, అర్చనలను ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్‌లు ఆలయ ఇఒ నరసింహమూర్తి, లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ నేతృత్వంలో కొనసాగాయి. ఈ సందర్భంగా దుర్గాదేవి వీరభద్రస్వాములను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం 10 గంటలకు రథసంప్రోక్షణ కార్యక్రమం సూర్యప్రకాష్ కుటుంబసభ్యులు, ఆగమికులు సునీల్‌శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు దనోత్సవం కార్యక్రమం జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు రామానందన్ పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12.30 గంటలకు ఉపవాస దీక్షతో బ్రాహ్మణులు శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా బ్రహ్మ రథం వరకు తీసుకొచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం శివపార్వతుల బ్రహ్మరథోత్సవం ప్రధాన వీధుల గుండా వేలాది మంది భక్త జన సందోహం మధ్యన హర హరి మహాదేవ శంభో శంకర అంటూ బ్రహ్మరథాన్ని భజన మందిరం వరకు కొనసాగింది. సాయంత్రం 5.30 గంటలకు బ్రహ్మ రథోత్సవం భజన మందిరం నుండి కింది బస్టాండ్ వరకు తీసుకొచ్చారు. సాయంత్రం దూలోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఉదయం అభిషేకాలు, అర్చనలు, రథసంప్రోక్షణ, దవనోత్సవం, తీర్థప్రసాదాలు మహా మంగళహారతి కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రూరల్ సిఐ జనార్ధన్ ఆధ్వర్యంలో ఎస్ఐలు నరేంద్ర, మునీర్‌అహ్మద్, శ్రీధర్‌ల నేతృత్వంలో బ్రహ్మ రథోత్సం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ఆదినారాయణ, ఎమ్మెల్యే పిఏ బాలాజీ, హిందూపురం మున్సిపల్‌చైర్మన్ రమేష్‌కుమార్, దుర్గానవీన్, టిడిపి మండల కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, సిరివారం కిష్టప్ప, వీరశేఖర్, జనసేన ఇన్‌చార్జ ఆకుల ఉమేష్, జనసేన మండల కన్వీనర్ బాలాజీ, లోకేష్, బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, వైకాపా నాయకులు వేణురెడ్డి, మండల కన్వీనర్ సయ్యద్‌నిషార్, వైస్ ఎంపిపి అంజనరెడ్డి, కో ఆప్షన్ బషీర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సిపిఐ నాయకులు శివప్ప, నారాయణరెడ్డి, గోవింద్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




శివపార్వతుల ఉత్సవ విగ్రహాలు



పల్లకిలో వస్తున్న ఉత్సవ విగ్రహాలు

## రాతిదూలం లాగుడు పోటీల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత

- బి.యాలేరు గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు
- పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రాతిదూలం లాగుడు పోటీలు



స్వామి వారికి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**ఆత్మకూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత సాంప్రదాయ పోటీలు ఇటీవల కాలంలో కనుమరుగవుతాన్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ఆత్మకూరు మండల పరిధిలోని బి, యాలేరు గ్రామంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు తరుపున శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరైన్నారు. గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో నిర్వహిస్తున్న రాతిదూలం పోటీలను వీక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి రాతిదూలం పోటీలను చూడడానికి ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో పండుగ రోజుల్లో వివిధ రకాల గ్రామీణ పోటీలు ఆడుకునేవారని, మారుతున్న కాలంలో గ్రామీణ ఆటల పోటీలు కనుమరగుమౌతున్నాయన్నారు. పల్లె సాంప్రదాయాన్ని చాలా మంది మర్చిపోతున్నారన్నారు. అందుకే పరిటాల రవీంద్ర ట్రస్టు ద్వారా గ్రామీణ ప్రాంత ఆటల పోటీలు నిర్వహిస్తుమన్నారు. గ్రామస్థులు ఐక్యంగా పండుగలు, ఇలాంటి పోటీలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఈ పోటీల్లో మెదటి స్థానంలో తోపుదుర్తి చెన్నప్పకు చెందిన ఎద్దులు, రెండవ స్థానంలో గార్లదిన్నె రామాంజినేయులు ఎద్దులు, మూడవ స్థానంలో కట్టకిందపల్లి చెందిన ఆచారి, నాలుగవ స్థానంలో సోమలదొడ్డి రామసుబ్బారెడ్డి, ధర్మవరం రవీంద్రారెడ్డి, ఐదవ స్థానంలో ఎద్దులు గెలుపొందిన్నాయి. గెలుపొందిన వారికి ఎమ్మెల్యే పరిటాల సునీత బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇఛార్జ్ ధర్మవరపు బాలాజీ, మండల కన్వీనర్ శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు నారాయణస్వామి, మాజీ కన్వీనర్ కృష్ణమెహన్, మాజీ సర్పంచ్ ముసలన్న, నియోజకవర్గ వాల్మీకి సాధికార కమిటీ ఉపాధ్యక్షులు కందుల ఓబుళపతి, బండి పరుశురాం, తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

4>>

## ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా చూసుకోవాలి

- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



ఫోన్‌ఇన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా ప్రజలు చూసుకోవాలని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్‌లో గురువారం నిర్వహించిన ఆకాశవాణి అనంత మిత్ర ఫోన్ ఇన్ కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యపై నేరుగా ప్రజలకు కలెక్టర్ సూచనలు ఇచ్చారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారం నిమిత్తం ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సాగులో ఎంత నీరు అవసరమైతే అంత నీరు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ సిస్టంను కూడా పాటించి నీటి వృధాను అరికట్టాలన్నారు. ఫోన్ ద్వారా పామిడి మండలం పి.కొండాపురం గ్రామంలోని ఎస్‌సి కాలనీకి చెందిన నరేష్ మాట్లాడుతూ ఎస్‌సి కాలనీలో దాదాపు 350 కుటుంబాలు వున్నాయని చిన్న వయసులోనే ఫ్లోరైడ్ వల్ల కాళ్లు వంకర్లు పోతున్నాయని మినరల్ వాటర్‌ప్లాంట్ లేక చాలా ఇబ్బంది పడుతున్నామని పంచాయతీ వాటర్ మూడు రోజులకు ఒకసారి వస్తోందని ఆర్‌ఒ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయికి వచ్చి పర్యటన చేసి సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు. పెద్దవడుగూరుకు చెందిన రాఘవేంద్ర మాట్లాడుతూ పెద్దవడుగూరులో తాగునీటి సరఫరా పైపులైన్ అక్కడక్కడ లీకేజి అవుతోందని దీంతో రోడ్లపై నీరు పారుతోందని బురద చేరి నీరు కలుషితం అవుతోందని లీకేజిని అరికట్టాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ వెంటనే లీకేజి సమస్యను అరికడతామన్నారు. అనంతపురం రూరల్ మండలం ఏ.నారాయణపురం పంచాయతీకి చెందిన సుధాకర్‌రావు మాట్లాడుతూ ఏ.నారాయణపురం, పాపంపేట, గణేష్‌నగర్‌కు ఒకటిన్నర నెలకు ఒకసారి మంచినీళ్లు వస్తున్నాయని నీరు వచ్చినా మంచి, ఉప్పు నీరు కలిపి వదులుతున్నారని ఉప్పు నీరు కాకుండా మంచినీరు అందించాలని కోరారు. ఈ విషయమై కలెక్టర్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. గార్లదిన్నె మండలం పాపినేపాలెంకు చెందిన మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గత 15 ఏళ్ల నుండి చెక్‌డ్యాం వల్ల మారు చాలా ఉపయోగంగా వుండేదని చెక్‌డ్యాంలను పూడ్చి వేయడం వల్ల పశువులకు నీరు లేకుండా పోయిందన్నారు. ఈ విషయమై కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు వచ్చి పరిశీలించి సమస్య పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఆర్.సురేష్, జెడ్‌పి సిఇఒ రామచంద్రారెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ బాలరాజు, ఆర్ ఇండియా రేడియో డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల శాఖలో

# గాడి తప్పిన పాలన..!

- తాజాగా జరిగిన వరుస ఘటనలే అందుకు నిదర్శనం- ఓ అధికారి మద్యం సేవించి జీఎస్టీ వసూళ్లకు వెళ్తున్నారనే విషయం జేసీ దృష్టికి
- పద్దతి మార్చుకోవాలని మందలించిన జేసీ - అయినా కూడా ఆయనలో ఎలాంటి మార్పు రాలేదంటున్న పలువురు డీలర్లు




ఉమ్మడి అనంతపురం జిల్లా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తీసుకువచ్చే శాఖలో వాణిజ్య పన్నుల శాఖ కూడా ఒకటి. అలాంటి శాఖలో కొందరి అధికారులు ప్రవర్తిస్తున్న తీరు వలన పాలన కూడా గాడి తప్పింది. ఆ శాఖలో తాజాగా జరిగిన ఘటనలే అందుకు నిదర్శనం.


అనంతపురం జిల్లా వాణిజ్య పన్నుల శాఖలో జనవరి 18న అనంతపురం సర్కిల్-2 డీసీడీవోగా పనిచేస్తున్న సుబ్బరాయుడు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అప్పుడు వార్త దినపత్రికతో పాటు ఇతర పత్రికల్లో కూడా కథనాలు వచ్చాయి. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణకు ఆదేశించారు. అనంతపురం సర్కిల్-2 సీటీవో నరసింహులను విచారణ అధికారిగా నియమించారు. ఆయన విచారణ చేసి నివేదికను కమీషనర్‌కు అందజేయడంతో పరిశీలించి ఆ డీటీసీవోను సస్పెన్షన్ చేస్తూ ఈనెల 10న ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన మరో రెండు నెలలు (ఏప్రిల్) లో పదవీ విరమణ పొందనుండడం గమనార్హం. అంతే కాకుండా తాజాగా మరొక ఘటన కూడా జరిగింది. ఇలా రెండు నెలల్లో జరిగిన రెండు ఘటనల్లో ఒకే సారి ఐదుగురు అధికారులు సస్పెండ్ కావడం ఆ శాఖలో తీవ్ర దుమారం రేపుతోంది. అంతే కాకుండా అనంతపురం సర్కిల్-1లో పనిచేస్తున్న ఓ అధికారి మద్యం సేవించి జీఎస్టీ వసూళ్ల కోసం షాపుల వద్దకు వెళ్తున్నారని పలువురు డీలర్లు జేసీ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆ అధికారిని పిలిపించి పద్దతి మార్చుకోవాలని జేసీ మందలించారు. అయినా కూడా ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని పలువురు డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఆ అధికారి డ్రైవర్ కూడా షాపుల వద్దకు అక్రమ వసూళ్లకు వెళ్తున్నారనే ఆరోపణలు వినపడుతున్నాయి. అధికారులు, ఉద్యోగులు మధ్య వర్గ విభేదాలతో ఒకరిపై ఒకరి పలు ఆరోపణలు చేసుకుంటూ అన్నం పెడుతున్న సొంత శాఖ పరువును బజారుకు ఇడుస్తున్నారు. అంతే కాకుండా కొందరు అధికారులు తమ సొంత వాహనాలను బినామీల పేరుతో వినియోగిస్తున్నారనే ఆరోపణలు కూడా బలంగా వినపడుతున్నారు. ఇలా చెప్పుకుంటూపోతే చాలా ఘటనలే ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఆ శాఖలో పాలన గాడి తప్పిందని స్పష్టంగా అర్థం అవుతోంది. ఈ శాఖ మంత్రి ఈ జిల్లాలోనే ఉన్నారనే భయం కూడా లేకుండా కొందరు అధికారులు, ఉద్యోగులు తమ పరిధి దాటి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి.

### ప్రభుత్వం మారినా ఆ కొందరి అధికారుల్లో మారని తీరు

అనంతపురం జిల్లా వాణిజ్య పన్నుల శాఖలో కీలక స్థానాల్లో పనిచేస్తున్న కొందరు అధికారులు గత ప్రభుత్వంలో భారీగా పైరవీలు చేసి పోస్టింగ్‌లు తెచ్చుకున్నవారే. అయితే ఆ అధికారుల్లో మాత్రం ప్రభుత్వం మారినా వారి తీరు మారలేదు. ఇటీవల జిల్లాలో జరిగిన వరుస ఘటనలకు ఇది ఒక కారణం అని ఆ శాఖ ఉద్యోగులు, డీలర్లు చర్చించుకుంటుండటం విశేషం. జిల్లాలో పాలనను గాడిలో పెట్టాలని జేసీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆయన ఆదేశాలను కూడా కొందరు అధికారులు, ఉద్యోగులు బేఖాతర్ చేస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందించి జిల్లా శాఖలో గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టేలా చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

### తప్పు చేస్తే చర్యలు తప్పవు

**వాణిజ్య పన్నుల శాఖ జేసీ శేషాద్రి**



వాణిజ్య పన్నుల శాఖ అనంతపురం జిల్లాలో తాజాగా ఇటీవల జరిగిన ఘటనల్లో ఐదు మంది సస్పెండ్ అయ్యారు. గతంలో ఎప్పుడు ఇంత మంది ఒకే సారి సస్పెండ్ కాలేదు. అనంతపురం సర్కిల్-1లో ఓ అధికారి మద్యం సేవించి వసూళ్లకు షాపుల వద్దకు వెళ్తున్నారనే విషయం నా దృష్టికి వస్తే పిలిపించి మందలించాను. ఇక నుంచి ఏ ఉద్యోగి, అధికారి పైనా అయినా ఎలాంటి ఆరోపణలు వచ్చినా విచారణ చేసి ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

## ప్రశాంతంగా కాటి కోటేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవాలు

**శ్రీసత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి**

అనేక వివాదాలకు నిలయంగా మారిన కాటు కోటేశ్వర స్వామి ఆలయం లో శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎస్పీ వి.రత్న ల ప్రత్యేక చొరవతో రెవెన్యూ దేవాదాయం పోలీస్ శాఖలు కట్టెదమైన చర్యలు తీసుకోవడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలు నిర్వహించారు. ప్రతి ఏటా శివరాత్రి వచ్చిందంటే.. భక్తులలోనూ.. ప్రజలలోనూ తీవ్ర ఆందోళన నెలకొనేది. రెండు వర్గాల మధ్య పూజలకు సంబంధించిన విషయంలో నెలకొన్న వివాదం పలు సందర్భాల్లో అనేక గొడవలకు దారితీసింది. జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ధర్మవరం, పెనుగొండ డిఎస్పి లు హేమంత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, ధర్మవరం పోలీస్ అధికారులు రెవిన్యూ దేవాదాయ శాఖ అధికారులు గత 15 రోజుల్లో ముందే కాటి కోటేశ్వర దేవాలయాన్ని సందర్శించి గ్రామస్తులతో మాట్లాడి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే కాకుండా ప్రత్యేక పోలీసు పోలీస్ బలగాలను రంగంలోకి దింపారు. ఎస్పీ విరత్న చొరవతో ముందస్తు చర్యలు, స్థానికులతో చేసిన సంప్రదింపులు సత్ఫలితాలిచ్చాయి. కంటిపై కొనుక్కు లేకుండా కలెక్టర్ ఎస్పీలు చట్టరీత్యా ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో విగ్రహాల ఊరేగింపు విషయంలో తలెత్తిన వివాదం ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఈ ఉత్సవాలు మొదలు కావాలంటే చిల్లవారిపల్లి గ్రామం నుండి చెక్క గుర్రాలు ఆభరణాలు చిల్లివారిపల్లి గ్రామం నుండి కాటి కోటేశ్వర క్షేత్రం వరకు ఊరేగింపుగా రావాలి ఆలయంలో అలంకరణ చేసిన అనంతరం పూజా కార్యక్రమంలో మొదలవుతాయి. అయితే ఈ కాటి కోటేశ్వర దేవాలయం దేవాదాయ శాఖ ఆధీనంలో వెళ్లడంతో, ఈ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలని అధికారులు ఏర్పాట్లు చేసుకున్నారు. చిల్లవారిపల్లె గ్రామంలో ఉన్న గుర్రాలు ఆభరణాలు తీసుకెళ్లేందుకు పోలీసులు దేవాదాయ శాఖ అధికారులు వెళ్ళగా వీటిని తీసుకెళ్లేందుకు వీలులేదని గ్రామస్తులు అడ్డగించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే బుధవారం రాత్రి జిల్లా ఎస్పీ వి.రత్న వెంటనే గ్రామానికి చేరుకొని సమీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతన్, ఆర్డీవో మహేష్ కూడా గ్రామానికి వచ్చి రాత్రంతా గ్రామస్తులతో సంప్రదింపులు జరిపి ఈ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులతో ఒప్పించి అక్కడ ఉన్న విగ్రహాలు ఆభరణాలు క్షేత్రానికి తీసుకువెళ్లి పూజలు ప్రారంభించారు. దీంతో ఎటువంటి గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. జిల్లా ఎస్పీ, కలెక్టర్, ఆర్డిఓ , ధర్మవరం పెనుగొండ డిఎస్పీలు, స్పెషల్ బ్రాంచ్ ,పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవిన్యూ అధికారులు సమన్వయంతో కాడికోటేశ్వర ఉత్సవాలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో భక్తులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.



భద్రత ఏర్పాట్లపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ.

రాయదుర్గం ఫిబ్రవరి 27( ప్రభాతవార్త )



నీలకంటేశ్వర స్వామి దర్శించుకున్న కాలువ

రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామంలోని మధ్యనేశ్వర స్వామి, పట్టణ పరిధిలోని నీలకంటేశ్వర స్వామి ఆలయాలను ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గురువారం సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ పండితులచే స్వామివారి దివ్యాశీసులు పొందారు. నీలకంటేశ్వర స్వామి దేవాలయములో జరిగిన కల్యాణోత్సవంలో పాల్గొని ఆశీసులు అందుకున్నారు. స్థానిక టీడీపీ నేతలు, ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## ఎక్సైజ్ స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా అధికారులు

రాయదుర్గం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీ నాగమద్దయ్య అసిస్టెంట్ కమిషనర్ శ్రీ మునిస్వామి సాధారణ తనిఖీలలో భాగంగా గురువారం ఓబులాపురం ఎక్సైజ్ చెక్పోస్ట్ ను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దీ. హీరే హాల్ వైన్ షాపు మహాలక్ష్మి వైన్స్ తనిఖీ చేసి తగు సూచనలు చేయడమైనది. అలాగే రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్ను తనిఖీ చేసి పెన్డింగ్ కేసుల విషయాలలోనూ కర్ణాటక అక్రమ మద్యం సంబంధిత అంశాలలో తగు చేశారు తనిఖీలలో ఉన్న తాధికారుల వెంట ఎక్సైజ్‌ది। మహేష్ కుమార్ మరియు ఎస్సై పవన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ షాప్ బైఫర్గేషన్ పై విచారణ

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



ప్రజలతో మాట్లాడుతున్న ఆర్డీవో వసంత బాబు

మండలంలోని వేపులపర్తి పంచాయతీలో మూడు రేషన్ షాపులు ఉన్నాయి అందులో గోవిందయ్య దొడ్డికి సంబంధించి ఒక షాపు వేపులపర్తి లోనే నిర్వహించడం తో ప్రజలు మూడు కిలోమీటర్ల మేరా రేషన్ షాపుకు వెళ్లి రేషన్ తెచ్చుకుంటు న్నారు గోవిందయ్య దొడ్డి గ్రామ ప్రజలు ప్రతినెల వేపులపర్తికి వెళ్లి రేషన్ తెచ్చుకోవడం ఇబ్బందిగా ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆర్డిఓ గోవిందయ్య దొడ్డి ప్రజలకు అనుగుణంగా రేషన్ డీలర్ రేషన్ షాప్ ఏర్పాటు కొరకు పంపిన ప్రపోజల్ ను గురువారం కళ్యాణ్దుర్గం ఆర్డీవో వసంతబాబు ఆర్ఐ నాగిరెడ్డి తో కలిసి గోవిందయ్య దొడ్డి అజయ్ దొడ్డి గ్రామాలలో ప్రజలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.

## శివనామ స్మరణతో హోరెత్తిన శివాలయం

బ్రహ్మ సముద్రం.ఫిబ్రవరి 27. ప్రభాతవార్త



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని శివాలయంబక్తులతో కిటకిట లాడింది చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి భక్తులు వేలాది సంఖ్యలో వచ్చి స్వామివారినివిశేష పూలతో పూజలు నిర్వహించిమొక్కులు తీర్చుకు న్నారు.ఆలయ కమిటీ దేవాలయం ను సుంద రంగా విద్యుత్ దీపాలతో రకరకాల పూలతో అలంకరించి స్వామివారికి పూజలు అభిషేకాలు నిర్వహించారు రాత్రంతా భక్తులు శివస్తోత్రంతో భజనలు కీర్తనలు నిర్వహించి ఉపవాస దీక్షలు విరమించారు దర్శనార్థం వచ్చిన భక్తాదు లకు గ్రామానికి చెందిన బిమదికెరనాయక్,బి.ఈశ్వర్,బి.పరమేశ్వర.వీరు ముగ్గురు అన్నదాన కార్యక్రమం నిర్వహించ జరిగింది.ఎన్నడూ చూడలేనంతగా ఈ రోజు భక్తులు శివయ్యను దర్శించుకుని ముగ్ధులయ్యారు.

## సి,ఎస్,సి ఆపరేటర్‌కు డబ్బులు ఇవ్వలేదు

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని వాసవి ధర్మశాల రోడ్డులో ఉన్న ఏడీ కార్యాలయంలో సిఎస్సి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగికి హిందూపురం పట్టణంలోని దశరథ రామయ్య కాలనీకి చెందిన ఓ వ్యక్తి నూతన విద్యుత్ కనెక్షన్ కోసం డబ్బులు ఇచ్చినట్లు ఆరోపణలు రావడంతో గురువారం ప్రభాతవార్తలో పైసలు ఇస్తేనే పవర్ కనెక్షన్ పేరుతో ప్రత్యేక కథనం వెలువడిన విషయం పాఠకులకు తెలిసింది దీనిపై విద్యుత్ శాఖ ఏ,డి,ఈ నాగన్న ప్రభాతవార్తతో మాట్లాడుతూ ప్రభాతవార్తలో వెలువడిన కథనంపై విచారణ జరిపామని కాంట్రాక్టు ఉద్యోగులు ఎవరు నూతన విద్యుత్ కనెక్షన్ కోసం డబ్బులు తీసుకోలేదని ఆ ఉద్యోగి పేరు చెప్పి బయటి వ్యక్తి ( ఓ ఎలక్ట్రిషన్ ) డబ్బులు తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపారు విద్యుత్ కనెక్షన్ కోసం తాను కాంట్రాక్టు ఉద్యోగికి డబ్బులు ఇవ్వలేదని మధ్యవర్తికి మాత్రమే ఇచ్చానని సంబంధిత దరఖాస్తుదారులు కూడా తెలిపారు.

## నిరుద్యోగ భృతి నాలుగు వేల రూపాయలు ఇవ్వాలి

కనేకల్లు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త




కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి నాలుగు వేల రూపాయలు ఇవ్వాలని పిడిఎస్యు ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ డిమాండ్ చేశారు కణేకల్ పట్టణంలో పీడీ.ఎస్.యూ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వంరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేశాయని వారు పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న ఇంతవరకు విద్యార్థులకు అందాల్సినటువంటి తల్లికి వందనం స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు మేస్చార్జిలో పూర్తిస్థాయిలో అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం వల్ల ప్రభుత్వ విద్య పూర్తిగా సర్వనాశనం అయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ ఏ మూలకు సరిపోదని రాష్ట్ర ప్రభుత్వ అయినా విద్యారంగానికి 30 బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేయాలని కోరారు. రాయలసీమ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నూతన జాతీయ విద్యా విధానం వల్ల వివిధ రాష్ట్రాలలో ఉండే యూనివర్సిటీలపై కాలా రాస్తూ యుజిసికి అప్పజెప్పడం సరైన నిర్ణయం ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ కణేకల్ మండలం అధ్యక్షులు మహీంద్రా, శ్యామ్ ప్రసాద్, సురేష్, శర్మస్, గంగరాజు, ఆనంద్, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## గవిసిద్ధేశ్వరుడికి ఘనంగా బస్మాభిషేకం

డి. హిరేహాళ్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



భస్మాభిషేకం అలంకరణలో గవిసిద్దేశ్వర స్వామి

శివరాత్రి వేడుకల్లో భాగంగా గవి సిద్దేశ్వరస్వామికి బస్మాభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. గురువారం డి. హిరేహాళ్ మండలం హెచ్ సిద్దాపురం, హెచ్ ఎస్ తాండ గ్రామాల సమీపంలో వెలిసి న గవిదేశ్వరస్వామికి మహాశివరాత్రి పర్వదినం అనంతరం మరుసటి రోజు ఆనవాయితీగా నిర్వహించే బస్మాభిషేకంతో శివరాత్రి వేడుకలకు పూజించడం ఇక్కడి సాంప్రదాయం. అర్చకులు వేకువ జామునే స్వామి వారి ఉద్భవలింగంను శుభ్రపరచి కర్ణాటక ప్రాంతంలోని కుమారస్వామి మల కొండల్లోని విభూతి కొండ నుండి తెచ్చిన విభూతితో స్వామివారిని అలంకరించి బస్మాభిషేకం పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పుష్పాభిషేకం, రుద్రాభిషేకం, అర్చనలు గావించి మహా మంగళహారతి నిచ్చి వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు.

## శివ పూజల్లో పాల్గొన్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి. హిరేహాళ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



గవిసిద్దేశ్వరస్వామికి హారతిరిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప శివరాత్రి అమావాస్య సందర్భంగా శివాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని శివుడికి మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం ఆయన ఆ సేవాసమితి ఉపాధ్యక్షుడు మలకన్న, న్యాయసలహాదారులు రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారిరాజప్ప, సభ్యులతో కలిసి రాయదుర్గం మండలం చదంగ్రామ సమీపంలో లింగాల బండపై వెలసిన పశుపతి నాథస్వామి, డి.హిరేహాళ్ మండలం హెచ్ సిద్దాపురం, హెచ్.ఎస్.తాండ గ్రామాల సమీపంలో వెలసిన గవిసిద్దేశ్వర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. గవిసిద్దేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు కుంకుమార్చన చేయించి వాల్మీకి సంఘం అధ్యక్షులచే కాశీ నుండి తెచ్చిన జలంతో స్వామివారి లింగంను శుభ్రం చేయించి పాలాభిషేకం చేయించి హారతి ఇప్పించారు. అనంతరం లింగాలబండ శివాలయానికి చేరుకుని పశుపతినాథ స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి దివ్యాశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవదర్శనం మనశ్శాంతి, ప్రశాంతత కలుగజేస్తుందని ఆధ్యాత్మిక చింతనతో మనిషిలోని క్రోధాన్ని దహించవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులతో కలిసి గవిసిద్దేశ్వరస్వామి ఆలయంలో భక్తుల అన్నసంతర్పణకు రూ. 2,100లు విరాళం అందజేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, సభ్యులు అజయ్ టైలర్ రఘు, తిప్పేస్వామి పాల్గొన్నారు.

## వీరశైవ సేవా సంఘం ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవం

గోరంట్ల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



కళ్యాణోత్సవంలో పాల్గొన్న దృశ్యం

బూదిలి గ్రామంలో గురు వారం శివపార్వ తుల కళ్యాణోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. వీరశైవ సేవా సంఘం వారు కోటిలింగేశ్వర స్వామి సామూహిక భవనంలో గురువారం శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని శివభక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా హోమం నిర్వహించి అనంతరం గంగపూజ, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి శివపార్వతుల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కళ్యాణోత్సవంలో ప్రభు శంకరప్ప, సదాశివప్ప, కిరణ్‌కుమార్, మనోజ్‌కు మార్, అనిల్‌కుమార్, నాగరాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వజ్రకరూరు పశుసంవర్ధకశాఖ డిస్పెన్సరీ, గూళపాళ్యం ఆర్ఎస్‌కే తనిఖీ

### -వైద్యులు, సిబ్బందికి సూచనలు చేసిన డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

ఉరవకొండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



వజ్రకరూరు డిస్పెన్సరీలో సిబ్బందితో మాట్లాడుతున్న డీడీ డాక్టర్ జి.వెంకటేష్

పశుసంవర్ధకశాఖ డివిజన్ పరిధిలోని వజ్రకరూరు మండల కేంద్రంలోగల డిస్పెన్సరీ, గూళ్యపాళ్యం గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని గురువారం పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ తనిఖీచేశారు.డిస్పెన్సరీ తనిఖీలో ఆయన పశువైద్యులు డాక్టర్క్రిష్ణమూర్తినాయక్ సిబ్బందితో మాట్లాడి పశువైద్యం, పశు బీమా తదితర అంశాలపై ఆరా తీశారు. గూళ్యపాళ్యం ఆర్ఎస్‌కే తనిఖీచేసి ఏహెచ్ఏకు రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై పలు ఆదేశాల జారీ చేశారు. మార్చి 1వ తేదీ నుండి గాలికుంట వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభమవుతుందని జయప్రదం చేయాలన్నారు. పశు బీమాను ప్రీమియం బాగా కట్టించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో గూళ్యపాళ్యం ఆర్ఎస్‌కే ఏహెచ్ఏ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



గూళపాళ్యం రైతు భరోసా కేంద్రంలో రికార్డులు తనిఖీ చేస్తున్న పశుసంవర్ధకశాఖ డీడీ డాక్టర్ జి.వెంకటేష్

## నేడు మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిపివేత

తాడిమర్రి ఫిబ్రవరి 27 (ప్రభాతవార్త)

నేడు (శుక్రవారం)మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ఒక ప్రకటనలో తెలియజేశారు.మండలం కేంద్రంలోని 132 కెవి సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా దాడి తోట, కునుకుంట్ల సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8, గంటల నుండి సాయంత్రం 5, గంటలవరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు ప్రజలు గమనించి సహకరించాలనికోరారు.

## ఐడిఏ జిల్లా అధ్యక్షుడిగా విజయ్ బాబు

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ఇండియన్ డెంటల్ అసోసియేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా హిందూపురం పట్టణానికి చెందిన ప్రముఖ దంత వైద్య నిపుణుడు డాక్టర్ భూపాలం విజయ్ బాబు ని ఎంపిక చేశారు అదేవిధంగా సత్యసాయి జిల్లా నూతన కమిటీని కూడా ఎన్నుకున్నారు సత్యసాయి జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ విజయబాబు భూపాలం, కార్యదర్శిగా డాక్టర్ దాసరి రాఘవేంద్ర, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ నవీన్ మకం, కోశాధికారిగా కదిరికి చెందిన డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, అదేవిధంగా ఇండియన్ డెంటల్ అసోసియేషన్ మహిళా దండలు కూడా ఎన్నుకుంది హిందూపురం అధ్యక్షురాలిగా డాక్టర్ సురేఖ దేవి, సహాధ్యక్షురాలిగా డాక్టర్ భార్గవి, మరో సహాధ్యక్షురాలుగా పెనుగొండకు చెందిన చందన రోహిల్, ఉపాధ్యక్షులుగా ధర్మవరం పట్టణానికి చెందిన డాక్టర్ వివేక్ లాయప్ప, మరో ఉపాధ్యక్షుడిగా పుట్టపర్తికి చెందిన డాక్టర్ కృష్ణ సుమన్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు ఎన్నికైన కమిటీ సభ్యులకు పట్టణ వైద్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా గౌరీ శంకర్ కళ్యాణోత్సవం

హిందూపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన శ్రీ బసవేశ్వర శివాలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం తెల్లవారుజాము నాలుగు గంటలకు గౌరీ శంకర కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి వివిధ అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందజేశారు.

## వీరభద్రస్వామి ఆలయంలో వైకాపా నాయకులు ప్రత్యేక పూజలు

లేపాక్షి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



శ్రీవీరభద్రస్వామికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న వైకాపా నేత వేణురెడ్డి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా లేపాక్షి వీరభద్రస్వామి ఆలయంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందూపురం వైసిపి నేత వేణురెడ్డి, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, కన్వీనర్ నిస్సార్అహ్మద్, తదితరులు లేపాక్షి ఆలయానికి విచ్చేసి శ్రీదుర్గాదేవి, వీరభద్రస్వాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లేపాక్షి బస్టాండ్‌లో మండల కన్వీనర్ అహ్మద్, బషీర్‌లు ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్ల పంపిణీని వారు ప్రారంభించారు. అనంతరం ఎంపిటిసి జైకిసాన్, మాజీ ఎంపిటిసి చలపతి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.

## బ్రహ్మోత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలు

లేపాక్షి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



అన్నదానం నిర్వహిస్తున్న జగదీష్ మిత్రమండలి సభ్యులు, అన్నదానం చేస్తున్న జనసైనికులు

ప్రపంచ పర్యాటక కేంద్రమైన లేపాక్షి శ్రీదుర్గా వీరభద్రస్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగాలో లేపాక్షిలో పలువురు గురువారం అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. లేపాక్షి టిడిపి మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. దేవాలయం ఆవరణలో ముదిరెడ్డిపల్లికి చెందిన జగదీష్ మిత్రబృందం సభ్యులు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా ఎంపిపి ఆనంద్‌కుమార్ చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని హిందూపురం మున్సిపల్‌చైర్మన్ రమేష్‌కుమార్ ప్రారంభించారు. లేపాక్షి బస్టాండ్‌లో దుర్గప్ప కుటుంబసభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా జనసైనికులు హనుమంతు, చంద్ర, త్రినేత్ర, లక్ష్మీనారాయణ, సతీష్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్ ప్రారంభించారు. బిజెపి మాజీ మండల కన్వీనర్ బద్రి, దత్తు ఆధ్వర్యంలో దాదాపు 2 వేల మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అదేవిధంగా లేపాక్షి వీరభద్ర అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది.

## ప్రశాంతి నిలయంలో శివరాత్రి ముగింపు వేడుకలు



మహా మంగళ హారతి నిస్తున్న వేద పండితులు

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:



జాగరణలో పాల్గొన్న వేలాదిమంది భక్తులు

ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన అఖండ భజన కార్యక్రమం గురువారం ఉదయం ముగిసింది. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థలకు చెందిన బృందావనం, ముద్దునహళ్లి,వైట్ ఫీల్డ్, అనంతపురం, ప్రశాంతి నిలయం క్యాంపస్లకు చెందిన విద్యార్థులు పాల్గొని నిర్విరామమైన భక్తి గీతాలను ఆలపిస్తూ మహాశివరాత్రి జాగరణ లో పాల్గొన్నారు. ప్రశాంతి వేద బృందం గణపతి దేవాలయం నుంచి కుల్వంత్ సభ మండపానికి వేద పట్టణంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం సాయిశ్వర లింగానికి వివిధ ద్రవ్యములతో అభిషేకములు పుష్పాలతో అర్చనలు నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి తో వేడుకలు ముగిశాయి. భజన బృందంలో నిర్వహించిన నిర్విరామ గానామృతంతో ప్రశాంతి నిలయం శివనామ స్మరణతో మార్మ్రోగింది. అనంతరం వేలాదిమంది భక్తులకు సత్యసాయి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు దేశ విదేశీ భక్తులు సేవాదళ్ సభ్యులు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోసాని అరెస్ట్ నిరంకుశత్వానికి నిదర్శనం

- రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన పరాకాష్టకు చేరింది
- రాజకీయాల్లో కక్షసాధింపు చర్యలు మంచివి కాదు
- పోసాని అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

గుంతకల్లు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే వైవిఆర్

ప్రముఖ సినీనటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్ కూటమి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన పరాకాష్టకు చేరిందని పేర్కొన్నారు. రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు మంచివి కాదన్నారు. పోసాని కృష్ణమురళి అరెస్ట్‌ను ఖండిస్తూ వైవిఆర్ గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంట్లో వున్న పోసానిని ముందస్తు సమాచారం లేకుండా కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురయ్యేలా అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేష్‌లను దూషించారని అనామకులు పెట్టిన కేసును ఆధారంగా చేసుకుని అరెస్ట్ చేయడం సబబుకాదన్నారు. టిడిపి సోషల్ మీడియాలో వైకాపాకు చెందిన ఎంతో మందిని అసభ్యకరంగా దూషించినా అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని గుర్తు చేశారు. ఇలా విమర్శించిన వారందరిని అరెస్ట్ చేసుకుంటూ పోతే రాష్ట్రంలో జైళ్లు సరిపోవన్నారు. అరెస్ట్ చేసిన తేదీ, ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన తేదీలో తేడాలు వుండడమేకాకుండా ఒకచోటికి తీసుకెళతామని మరోచోటికి తీసుకెళ్లడం వెనుక ఆంతర్యంఏమిటని ఆయనప్రశ్నించారు. కూటమి నాయకు లు అక్రమ అరెస్ట్‌లపై కాకుండా ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో వారే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

## భూ రీసర్వేను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



జాయింట్ కలెక్టర్ పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

భూ రీసర్వే చేసే ముందు సంబంధిత రైతులకు సమాచారం ఇవ్వాలని జిలాల్ల జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ అధికారులను ఆదేశించారు. మండలంలోని శ్రీపురం గ్రామంలో గురువారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా భూమి రీ సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు సర్వేకు గైర్హాజరు అయిన పక్షంలో మరోరెండు మార్లు అవకాశం ఇవ్వాలన్నారు. అనంతరం లచ్చుంపల్లి రోడ్డులో వున్న ఎంజిఐ లేఅవుట్‌ను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఓబులేసు, సిఎస్‌డిటి సూర్యనారాయణ, విఆర్ఓ సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పండగ పూట విషాదం

- ఇద్దరు దుర్మరణం మరొకరికి గాయాలు
- మెరుగైన చికిత్స కోసం హిందూపూర్ తరలింపు.
- మృతి చెందిన చరణ్ తిరుమలేష్ కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మంత్రి సవిత.

రొద్దం. ఫిబ్రవరి 27 ప్రభాత వార్త

మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో పండగ పూట విషాదఛాయలు నెలకొన్నాయి బైక్ ప్రమాదంలో ఇద్దరు మరణించక ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిన హిందూపురం ఆసుపత్రికి తరలింపు జరగడం జరిగింది వివరాల్లోకి వెళితే శివరాత్రి సందర్భంగా లేపాక్షి కి జబర్దస్త్ టీం వస్తున్నారని తెలియగానే చరణ్ (18) తిరుమలేష్ (20) భరత్ ముగ్గురు కలిసి ఒకే బైకులు బయలుదేరి వెళ్ళగా కర్ణాటక దొమ్మతమర్రి గ్రామం సమీపంలో రోడ్డు ప్రమాదం జరగగా ప్రమాదంలో చరణ్ తిరుమలేష్ అక్కడికక్కడే మరణించగా భరత్ కు తీవ్ర గాయాలు హిందూపురం తరలించడం జరిగింది. ప్రమాదం తెలిసిన వెంటనే మంత్రి సవిత చరవాణి ద్వారా చనిపోయిన కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసింది తీవ్ర గాయాలైన భరత్ కు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశాలు జారీ చేసింది ప్రమాదం జరిగిందని తెలియడంతో రెడ్డిపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి ప్రమాదం ఎలా జరిగింది అనే అంశంపై పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

## ఇళ్లను క్రమబద్ధీకరించుకోండి

కంబదూరు ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలో అనుమతులు లేకుండా అభ్యంతరం లేని స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న పేదలు వాటిని క్రమబద్ధీకరించుకోవచ్చని కంబదూరు మండల తహాశీల్దార్ బాలకిషన్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం ఇటీవలే జీవో నెంబర్ 30ని విడుదల చేసింది అన్నారు.2019 ముందు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ క్రమబద్ధీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.150 చదరపు గజాలలో ఇల్లు నిర్మించుకొని ఉంటే ఉచితంగానే క్రమబద్ధీకరిస్తామని 151 నుంచి 300 చదరపు గజాలు ఉంటే స్థలం విలువలో 15 శాతం,301 నుంచి 450 చదరపు గజాలు ఉంటే స్థలం విలువతో 100 శాతం చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామని తెలియజేశారు. రెండేళ్లు పూర్తయితే ఇళ్లపై యజమాని హక్కులు వస్తాయని పేర్కొన్నారు.

## ఇంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యుల పరామర్శించిన ఎమ్మెల్సీ

శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి

నల్లచెరువు మండలం లో పనిచేస్తూ ఈ నెల 25 న గుండెపోటుతో మరణించిన సత్యసాయి జిల్లా వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పరామర్శించారు. ఆయన స్వగ్రామం తలుపుల మండలం ఓదులపల్లికి వెళ్లిన ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి ఇంద్ర ప్రసాద్ కుటుంబాన్ని అన్ని విధాలు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇంద్ర ఇంద్ర ప్రసాద్ సంఘానికి చేసిన సేవలను గుర్తుకు చేసుకొని, మంచి నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోవడం జరిగిందిన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు పి.వి. రమణారెడ్డి, జంషీద్, జమీర్, శ్రీనివాసులు సుబ్బారెడ్డి, ప్రతాపరెడ్డి ,వాసు, నారాయణస్వామి, రామ్మోహన్ రెడ్డి, కడప జిల్లా నాయకులు వెంకట నాథ్ రెడ్డి,నాగేశ్వర రావు,సుభాష్ తదితరులు ఉన్నారు

## అంధకారంలో తిమ్మాపురం ఎస్సీ కాలనీ

కంబదూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



విద్యుత్ సరఫరా నిలిచిపోయిన దృశ్యం

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామం ఎస్సీ కాలనీలో గురువారం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది . దీంతో కాలనీవాసులు అంధకారంలో ఉండిపోయారు. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి ఆ కాలనీకి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఎండవేడిమికి, ఉక్కపోతకు చిన్నారులు ,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడినట్లు గ్రామస్తులు వాపోయారు. అధికారులకు పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ స్పందించడం లేదని గ్రామస్తులు తెలియజేశారు. విద్యుత్ అధికారులు పలుమార్లు మరమ్మత్తులు చేసినప్పటికీ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

# స్వచ్ఛంద సేవకులు, మానవత్వానికి దిక్సూచికలు





కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త బ్యూరో ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడటం కంటే సాహిత్య, సామా జిక సేవలలో స్వచ్ఛందంగా పనిచేయడం వలన స్వచ్ఛంద సేవకు లు మానవత్వానికి దిక్సూ చి కలుగా వెలుగొందుతారని ఆశ్ర య అనాథాశ్రమం నిర్వాహకులు ఎర్రగుంట కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక కమలానగర్ లోని గీతాంజలి నావల్టీస్ ప్రాంగణంలో "ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం" సందర్భంగా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ కార్యక్రమంలో ఎర్ర గుంట కృష్ణారెడ్డి జ్యోతిని వెలిగించగా ఫైట్ ఫర్ రైట్స్ అధ్య క్షులు కేపీ రాజు కేకును కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ సం దర్భ ంగా ఎన్కోసి సేవా సంస్థ అధ్యక్షులు కమలనాథ్ గారు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పతికి రమేష్ నారాయణ గారు ,ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు కే ఎల్ యస్ ప్రసాద్ గారు,హాస్యభారతి నిర్వాహకులు భర ద్వాజ. గుంటి మురళీకృష్ణ గారు, తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి, సమాచార హక్కు చట్టం బోధకులు టిసి శేఖర్ మాట్లాడుతూ ప్రపం చవ్యాప్తంగా స్వార్థం పెరిగిపోతున్న తరుణంలో అభాగ్యుల అనాథల కష్టాలు రోజురోజుకీ పెరిగిపో తున్నాయని పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరిగిపో తున్నదని వాటి నిర్మూలన కోసం ప్రభుత్వాల వైపు ఎదురు చూడకుండా ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమంలో కి రావాలని మానవ సేవలో తరించాలని స్వచ్ఛంద సంస్థలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తోట నాగరాజు, లింగాల పవన్, సోలార్ రమేష్, సుధాకర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలంలో రాళ్ళ తొలగింపు




రాళ్ళను తొలగించాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులు



రాళ్ళను తొలగిస్తున్న జెసిబి

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్.అ ంబేద్కర్ స్మారక భవనం నిర్మాణానికి కేటాయించిన స్థలంలో కొం దరు అక్రమంగ వేసుకున్న రాళ్ళు,బండలను తొలగించాలని కె.వి .పి.ఎస్ దళిత,గిరిజనుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. బుక్కరా యసముద్రం పోలీసు స్టేషన్ పక్కన ఉన్న గ్రామ సర్వేనంబర్ 539, 2,540,2 లో ఉన్న 71 సెంట్ల స్థలాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మాం ˊక భవనాని కి కేటాయించాలని గత మూడు సంవత్సరాలుగా ఆందోళనలు చేస్తు న్న సంగతి తెలిసిందే, ఈ స్థలంలో కొద్దిమంది ఆక్రమించుకొని రాళ్ల,కంకర తోలుకొని వ్యాపారాలుచేస్తూ అంబేద్కర్ భవన నిర్మా ణానికి ఆటంకాలు చేస్తున్నారు. వాటిని తొలగించి భవన నిర్మాణా నికి నిధు లు కేటాయించి నిర్మాణం చేపట్టాల ని కెవిపిఎస్,దళిత గిరిజన ప్రజా సం ఘం నిరసన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కెవిఇఐపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, మండల కార్యదర్శి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర చైర్మన్ వర్కింగ్ చైర్మన్ బిసిఆర్ దాసు,ఎస్సీ ఎస్టీ జేఏసి నాయకులు సాకే హరి,ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నఆంజ నేయులు, వరికూటి కాటమయ్య, సూరి, కొర్రపాడు నాగేంద్ర ,శివారెడ్డి,డి.శీనివాసులు, పుల్లయ్య,నాగేంద్ర, నెట్టికంట య్య,సంజీవరెడ్డి,హరిక్రిష్ణ,వెంకటకొండ తదితిరులు పాల్గొన్నారు. అనంతరం మండల తహాశీల్దార్ పుణ్యవతి,సిఐ కరుణాకర్ ఈ స్థలంలో ఉన్న రాళ్ళను తొలగిం చేందుకు చర్యలు తీసుకుంటామని జెసిబి ద్వారా తొలగించే కార్యక్ర మాన్ని చేపట్టారు. విఆర్వోలు ఓబిలేసు,మనోలాల్‌నాయక్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భారత యువతకు మార్గదర్శకుడు చంద్రశేఖర్ ఆజాద్

## - బిజేపి నేతలు చౌహాన్ అంజినాయక్, పూజారి లక్ష్మిదేవి

## - స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజాద్‌కు ఘననివాళి

పామిడి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరంలో విప్లవ వీరుడు అసమాన పోరాట యోధుడు భాం ˇత యువతకు మార్గదర్శకులు స్వాతంత్ర్య సమరయోధులు చంద్రశేఖర్ ఆజా ద్ అని బిజేపి అద్యక్షులు చౌహాన్ అంజినాయక్, ప్రభుత్వాసుపత్రి అభి వృద్ధి కమిటీ సభ్యురాలు పూజారి లక్ష్మిదేవి కొనియాడారు. స్వాతంత్ర్య సమం ˇయోధులు చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతిని పురష్కరించుని ప్రభుత్వ టిసి ఉన్నత పాఠశాలలో విశ్రాంత సైనికులు, విద్యార్థులతో కలిసి గురువారం బిజేపి అద్యక్షులు చౌహాన్ అంజినాయక్, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు పూజారి లక్ష్మిదేవి ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళు లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరాన్ని సాయుధ పోరాట బాట పట్టించిన విప్లవ యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. అత్యంత పిన్నవయసులో దేశం కోసం జావితాలను త్యాగం చేసిన మహానుభావుల్లో చంద్రశేఖర్ ఆజాద్ ఒకరని తెలిపారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, పండిత రాంప్రసాద్ నాయత్వంలో ఏర్పడిన హిందుస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోషియేషన్ ముఖ్యవ్యూహకర్తగా ఆసంస్థను పునర వ్యవస్థీకరించటంలో కీలకపాత్ర పోషించారన్నారు. తెల్ల దొరల గుండెల్లో రైళ్ళు పరిగె త్తిం చిన చంద్రశేఖర్ ఆజాద్ నా చావు నా చేతుల్లోనే ఉందని శత్రువుల తూటాలకు భయపడను అంటూ తిదిస్వాస వీడే వరకూ విజయ మైనా మరణ మైనా పోరాటం ఆగదని దేశ స్వాత ంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన ఆయనకు నివాళి అర్పిం చటం భారతీయు లుగా మనదరి కర్తవ్యం అని తెలియజేశారు. స్వాతంత్ర్య సమర యోధుల జీవిత చరిత్రల ను పాఠ్యపుస్తకాల్లో చేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు చొరవ చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజేపి మండల ప్రధాన కార్య దర్శి కుమారస్వామి, నాయకులు శ్రీధర్, వంకరాజుకాల్వ వెంకటేష్, విశ్రాంత సైనికులు ఈశ్వరయ్య, లక్ష్మినారాయణ, పాఠశాల ప్రధానోపాద్యాయులు రాంకుమార్, ఎన్‌సిసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

# నేడు ఉమర్ ఆలీషా జయంతి వేడుకలు - అనంతకు విచ్చేస్తున్న పీఠాధిపతులు

అనంతపురం వైద్యం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మహా కవిగా, గొప్ప తాత్వికునిగా, అవధానిగా, పార్లమెంటు సభ్యులుగా, బహుగ్రంథకర్తగా చిరస్మరణీయ సేవలందించిన డాక్టర్ ఉమర్ ఆలీషా జయంతి రాష్ట్రస్థాయి వేడుకలు శుక్రవారం ఖిఅనంతఖి వేదికగా జరుగను న్నాయి. ఈ మేరకు శివరాత్రి సందర్భంగా నిర్వాహకులు లలితకళా పరిషత్తులో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలనందించారు. సనాతన భారతీయ ఇతిహాసపు పుటల్లో ప్రధానంగా కనపడే పరమత సహనం, సేవా భావం, సమస్తజీవుల పట్ల అంతులేని ప్రేమానురాగాలకు ఆలవాలమైన ఖిశ్రీవిశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠంఖి గురుపరంపరకు ఆలవాలమైన తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో కొలువుదీరింది. దాదాపు 553 ఏళ్లకు పైగా సుదీర్ఘ చరిత్రతో ఆధ్యాత్మికతను, సూఫీ తత్వాన్ని చాటుతూ ఈ పీఠం దర్శనమిస్తుంది.

1472లో స్థాపించబడిన ఈ పీఠం చెక్కుచెదరని భక్తివిశ్వాసాలను ప్రచారం గావిస్తూ ఎంతో మందిని జీవన్ముక్తులుగా మారు స్తూ విరాజిల్లుతోంది. ఈ పీఠాధిపతులందరూ బహు భాషాకోవిదులై, కవితా విశారదులై సాహితీ సేవలో తరిస్తున్నారు. ఈ కోవలో 1928 నుండి 1945 వరకు షష్టమ పీఠాధిపతిగా వ్యవహరించిన కవిశేఖర డాక్టర్ ఉమర్ ఆలీషాగారు రచించిన కావ్యాలు, నాటకాలతో ప్రజా చైతన్యం తెచ్చారు. అంతటి మహనీయుని 140వ జయంతి వేడుకలను డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి జిల్లా శాఖ వారు స్థానిక లలితకళాపరిషత్తులో నిర్వహిస్తున్నారు. కవిపండితుడు డాక్టర్ జగర్లపూడి శ్యామసుందరశాస్త్రి అధ్యక్షతన జరిగే వేడుకల్లో ముఖ్యంగా అతిథిగా శ్రీవిశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం ప్రస్తుత పీఠాధిపతులు డాక్టర్ ఉమర్ ఆలీషా మహాశయులు అనంత సదస్సుకు విచ్చేస్తున్నారు. ఖిభారతదేశం మతసామరస్యంఖి అనే అంశంపై ఆయన మాట్లాడుతారు. అలాగే జడ్పీ చైర్మన్ బోయగిరిజమ్మ, కేంద్రసాహిత్య అకాడ మీ అవార్డు గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖరరెడ్డి, డాక్టర్ రమేషా న్రాయణ తదిత రులు మాట్లాడతారు. మతసహనాన్ని, సాహితీ ప్రకర్షను పెంచే కార్యక్ర మంలో సాహితీ ప్రియులందరూ భాగస్వాములు కావాలని కార్యక్రమ నిర్వా హకులు చింత వెంకటేశ్వర్లు, రియాజుద్దీన్, తోట నాగరాజు, శ్రీహరిమూర్తి, సుంకర రమేష్, చెట్ల ఈరన్న తదితరులు విజ్ఞప్తి చేశారు.

# మహాశివరాత్రి సందర్భంగా రాతిదూలం లాగుడు పోటీలు

## - బహుమతులు ప్రధానం చేసిన సిఐ రాజు, తేదేపా నాయకులు

కూడేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక మండల పరిధిలోని మరుట్లమూడవ కాలనీలో మహాశివరాత్రి జాగ రణ పురస్కరించుకొని , గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో చితంబర స్వామి రథోత్సవం సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సహాయ సహకారంతో కూడేరు సిఐ రాజు ఆధ్వర్యంలో గురువారం రాత్రి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన రాతిదూలం లాగుడు పోటీలు సిఐ రాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. రాతిదూలం లాగుడు పోటీలు తిలకించడానికి కూడేరు మండల వ్యాప్తం గానే కాక నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులు తరలివచ్చారు. మొదటి బహుమతి 40 వేల రూపాయలు, రెండవ బహుమతి 30వేలు, 3వ బహుమతి 20వేలు, 4వ బహుమతి 10వేలు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ప్రకటించారు. గెలుపొందిన వృషభాలు, మొదటి బహుమతిగా కర్ణాటక బళ్లారి జిల్లా అయిన ఆంధ్రాల గ్రామం సిద్దేశ్వరస్వామి అనే రైతు 40వేలు, గడేకల్ మండలం ఎమ్మిగనూరు గ్రామ రైతు యల్లయ్య వృష భాలు రెండవ బహుమతిగా 30వేలు, కనగానపల్లి మం డలం మద్దెల చెరువు చిన్న కొండయ్య వృషభాలు 20 వేలు, గడేకల్లు గ్రామం చాక లి దస్తగిరి వృషభాలు నాల్గవ బ హుమతిగా 10వేలను గెలు పొం దారు. ఈ కార్యక్రమంలో ము ఖ్య అతిథిగా కూడేరు సిఐ రాజు పాల్గొని గెలుపొందిన వృషభాలు రైతు లకు నగదును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిదం బర స్వామి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున కార్యక్రమం లోపాల్గొన్నారు.



గెలుపొందిన రైతులకు బహుమతులను అందజేస్తున్న సిఐ రాజు

# గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించండి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గ్రామాల్లో మౌలిక వసతులైన తాగునీరు, వధిలైట్లు, పరిసరాల శుభ్రత, వీధి కొళాయిల ఏర్పాటు చేయాల ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని శివపురం గ్రామంలో సిపిఐ నూత న గ్రామ కమిటీని ఎంపిక చేశారు. శాఖ కార్యదర్శిగా ఆది నారాయ ణ, సహాయ కార్యదర్శిగా రాముడు, రామాంజినే యులు, 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సం ఘం చేనేత మధు, భాస్కర్, రాజమ్మ, వేదవతి, భాగ్యలక్ష్మి, రామాం జినమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించండి



నిరసన తెలుపుతున్న మహిళలు

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల పరిధిలోని శివపురం ఎస్సీ కాలనీలో తాగునీటి సమ స్య ఏర్పడిందని, కాలనీ వాసులు పేర్కొన్నారు. గురుఎాారం వారు మోటారు దగ్గర ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ.. ఆర్డిటి సంస్థ బోరు వేసి మోటారు బిగించినా విద్యుత్ అధికారులు మోటారుకు క రెంటు కనెక్షన్ ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, కేవలం 100 గజాల విద్యుత్ లైన్‌కోసం రోజుల తరబడి నిరీక్షణ చేసేలా చేస్తున్నారన్నారు. తమ కాలనీలో తాగునీటి సమస్య ఉ ందని అధికారులకు తెలిపినా వారు స్పంది ంచడం లేదన్నారు. అయితే విదు ్యత్ అధికారులు 6 వే రోడ్డు కాంట్రాక్టర్లు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ పరిష్కరించడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాము కిలోమీటర్ దూరంలో ఉన్న కాలువ వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు.

# నవచైతన్యంతో చైతన్య పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో శ్రీ చైతన్య బాలిక రెసిడెన్షియల్ పాఠశాల లో సైన్స్ ఎక్స్‌పో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చే సిన ఏజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఆరంభించి విద్యా ర్థులను ఉద్దేశించి సాంకేతిక, వైజ్ఞానికాంశాల పట్ల విద్యార్థి దశనుంచే ఎక్కువ మక్కువ చూపించాలని, భవిష్యత్ జాతి రత్నాలైన వెలుగొందాలని హితవు పలికారు. నాడు శాస్త్ర సాంకేతిక రంగాల ప్రాధాన్యత మానవ మనుగ డకు ప్రధాన భూమికలని సూచించారు. 200రకాల వైజ్ఞానిక నమూనాలు ప్రదర్శి ంచిన తీరు చిన్నారులవాటిని వివరించిన తీరు చూపరులను అబ్బుం ˇపరిచాయి. కొన్ని నమూనాలు ప్రకృతిలో ప్రతి వనరులు విలువైందన్నారు. ప్రకృతిని కాపాడుతూ సాంకేతికమైన వైజ్ఞానిక అంశాలు నేర్పాలని చిన్నారులు సూచించిన తీరు అమోఘం. కార్యక్రమంలో వివిధ వైజ్ఞానిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులతో మొదటి, రెండవ, మూడవ బహుమతులతోపాటు పాల్గొన్న విద్యార్థులకి ఏజిఎం సుబ్బారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సమీనా ఖాన్, జోనల్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ, డీన్ సత్యనారాయణ, సి.బ్యాచ్ ఇన్‌చార్జ చంద్రమోహన్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# మాఘమాస అమావాస్య సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



భక్తులకు అన్నప్రసాద వితరణ గావిస్తున్న దృశ్యం

కూడేరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని శ్రీషిర్డిసాయిబాబా దేవాల యం లో మాఘ మాసం నెల ఆఖరి గురువారం కావడంతో ఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల భారతి ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు చేశా రు. స్వామివారికి ప్రత్యేక పూజ లు, అభిషేకాలతో విశేష పూజ లు నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా సాయి బాబాను దర్శించుకో వడానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ చైర్మన్ తుపాకుల భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

# జర్నలిస్టుల పాసులు మూడు నెలల పాటు రెన్యువల్

## - డిఐపిఆర్ఒ గురుమూర్తి

అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

ప్రస్తుతం ఎంఎల్‌సి ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా ఎన్నికల నియమావళి అమలులో వున్నందున మూడు నెలల పాటు జర్నలిస్టుల అక్రిడేషన్లను రెన్యువల్ చేయడానికి ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వచ్చాయని డిఐపిఆర్ఒ గురుమూర్తి తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం అక్రిడేషన్ వున్న జర్నలిస్టులందరూ రెన్యువల్ చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

# నార్పలలో ఘనంగా చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి నివాళులు.

నార్పల,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:

స్వాతంత్ర సమర యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి పురస్కరించుకొని నార్పల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యాలయంలో ప్రత్యేక నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షుడు వడ్డి ప్రభాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి వెంకట స్వామి,చాణక్య, హనుమంత్ రెడ్డి తదితరులు హాజరై, చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,చంద్రశేఖర్ ఆజాద్ త్యాగం భారత స్వాతంత్ర పోరాటంలో అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని,ఆయన ధైర్యసాహసాలు నేటి యువతకు ప్రేరణగా నిలవాలని సూచించారు. బ్రిటిష్ సైన్యం చేతిలో చిక్కకుండా స్వయంగా తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు అని కొనియాడారు.అలాగే,స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర విద్యార్థులకు పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో,ఈ గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను పాఠ్య పుస్తకాల్లో చేర్చేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని దేశభక్తి గీతాలను ఆలపించారు.

# తప్పిపోయిన బాలికను గంటలో వెతికి తల్లి తండ్రికి అప్పగించిన అనంతపురం వన్ టౌన్ పోలీసులు



తప్పిపోయిన బాలికను వెతికి అప్పగిస్తున్న వన్ టౌన్ పోలీసులు

అనంతపురం, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం నగరంలో బుధ వారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తన కూతురు స్కూల్ నందు కనిపించడం లేద ని అనంతపురం వన్ టౌన్ పోలీ స్ స్టేషన్‌కి వచ్చి సుమారు మ ధ్యాహ్నం 12:30 గంటలకు ఫిర్యా దు చేయగా వెంటనే సీఐ రా జేంద్ర నాథ్ యాదవ్ స్పందించి ఎస్ఐ శ్రీనివాస్ మరియు సిబ్బందిని టీము లుగా విభజించి వెతికించి తప్పి పోయిన తొమ్మిది సంవత్సరముల బాలికను తల్లిదండ్రులకి అప్పగించారు. అందుకు తల్లి తండ్రి పోలీసు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# షెడ్ల నిర్మాణం వేగవంతం చేయండి

## ఎంపిడిఓ భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గోకుళం షెడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఉపాధిహామీ సిబ్బం దికి ఎంపిడిఓ భాస్కర్ ఆదేశిం చారు. గురువారం మండల కేం ద్రంలోని ఎంపిడిఓ కార్యాల య ంలో ఆయన ఉపాధిహామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. గతంలో గోకుళం షెడ్లు 72 మంజూరైతే 67 షెడ్లు పూర్తి అయి నట్లు, ఐదు షెడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. మరోసారి రెం డో విడతగ ప్రభుత్వం మండలానికి 62 నూతన షెడ్లను మంజూరు చేసిం దని, వీటి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఉపాధిహామీ సిబ్బందికి ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, ఏపిఓ శ్రీదేవి, ఈసి గంగాధర్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిల్లల్లో శాస్త్రీయ అవగాహనపై సదస్సు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

జెవివి నగర కమిటీ ఆధ్వర్య ంలో జాతీయ సైన్స్ దినోత్స వం, జన విజ్ఞాన వేదిక ఆవి ర్భావ దినోత్సవం సందర్భంగా నేడు సమతాగ్రం వద్దను న్న రాధాస్కూల్ ఆఫ్ లర్నింగ్‌లో పిల్లల్లో శాస్త్రీయ అవగాహనపై సదస్సును నిర్వహిస్తున్నట్లు నగర అధ్యక్షులు ముక్కర రామిరెడ్డి తెలియజేశారు. ఉద యం 10 గంటలకు జెండా ఆవిష్కం ˊణతో ప్రారం భమవుతున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్కేయూ రెక్టార్ ప్రొ.జి.వెంకట నాయుడు హాజరవు తారన్నారు. ఆయనతోపాటు వక్తలుగా కార్డియాలజిస్ట్ డా.ఎం. వంశీకృష్ణ, రిధి హార్ట్ అండ్ స్కిన్ కేర్ ఆసుపత్రి అనంతపురం, మాజీ ఎమ్మెల్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.గేయానంద్ హాజరవుతు న్నట్లు ఆయన తెలిపారు. వక్తలు అభిప్రాయాలతోపాటు విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రయోగాలు కూడా కార్యక్రమంలో భాగంగా ఉంటాయని ఆయన అన్నారు.



నగర అధ్యక్షులు ముక్కర రామిరెడ్డి

# పంట నమోదు చేసుకున్న రైతుల ఇకెవైసి చేయించుకోండి - ఏఓ అన్వేష్‌కుమార్

శింగనమల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

రబిలో పంట నమోదు చేయించుకున్న రైతులు ఇకెవైసి చేయించుకో వాలని, మండల వ్యవసాయ అధికారి అన్వే ష్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ, రబి 2024-25 ఈ పంట నమోదు, ఇకెవైసి మార్చి 3వ తేదిన ముగుస్తుందని, 5వ తేది నుంచి 10వ తేది వరకు రైతు సేవా కేంద్రాల్లో జాబితా ప్రదర్శిస్తారని మండలంలోని రైతులు రైతే సేవా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బందిని కలిసి పై తేదీలలోపు పంట నమోదు, ఇకెవైసి పూర్తి చేయించుకోవాలన్నారు.



ఏఓ అన్వేష్‌కుమార్

